# మౌలిక వసతులు బావుంటేనే రాష్ట్ర అభివృద్ధి బాట పడుతుంది

❑ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి




**హైదరాబాద్. ఫిబ్రవరి 3, నవభూమి ప్రతినిధి–** బాధ్యతలు స్వీకరించిన ప్రతీ సీఈ తమకు కేటాయించిన విభాగంలో సంపూర్ణంగా అధ్యయనం చేసి సమగ్ర రిపోర్ట్ సిద్ధం చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. ఆర్ బీలో ఐదుగురు సీఈ లకు సబ్జెక్టులు కేటాయిస్తూ జీ.ఓ. విడుదలైన నేపథ్యంలో ఐదుగురు సీఈలతో మంత్రి లోటస్ పాండ్ లోని తన నివాసంలో ఈ రోజు ఉదయం రివ్యూ నిర్వహించారు. ఆర్ బీ శాఖలోని ప్రతీ విభాగం రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని.. మీరంతా కష్టపడి పనిచేసి ప్రజలకు మెరుగైన మౌళిక వసతుల కల్పనలో చురుకైన పాత్ర పోషించాలని ఆయన సీఈ లకు దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకించి హైదరాబాద్ లోని మూడు టిమ్స్, నిమ్స్, వరంగల్ సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని బిల్డింగ్స్ సీఈ రాజేశ్వర్ రెడ్డికి సూచించారు. అలాగే లెఫ్ట్ వింగ్ తీవ్రవాద ప్రభావితప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం వేగం పుంజుకుంటే.. ఆదివాసీ గిరిజనుల జీవితాలు బాగుపడతాయని సీఈ శ్రీమతి టీ జయభారతి కి తెలిపారు. రూరల్ రోడ్స్, ఎస్సీఎస్డీఎఫ్, ఎస్టీఎస్డీఎఫ్ నిధులతో నిర్మించే రోడ్లు గ్రామీణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తాయని.. ఈ రోడ్లు విషయంలో గత పదేండ్లు నిర్లక్ష్యం జరిగిందని. వెంటనే సంబంధిత రోడ్లను గుర్తించడం, వాటి నిర్మాణానికి కావాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఈ డి. శ్యామ్ కుమార్ ను మంత్రి ఆదేశించారు. అంతేకాదు, అడ్మిన్ సీఈ గా శ్రీమతి ఎస్. తిరుమల, మెంబర్ ఆఫ్ కమీషనరేట్ ఆఫ్ టెండర్స్ సీఈ జి. చిన్న పుల్లదాసు లు మరింత కష్టపడి పనిచేసి శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు. అంతేకాదు, అటవీ అనుమతులతో పెండింగ్ లో ఉన్న రహదారులపై ప్రత్యేక దృష్టి సారించాలన్న మంత్రి, పనుల్లో వేగం పెంచి ప్రగతి చూపిస్తేనే, మరిన్ని నిధులు సాధించవచ్చని అధికారాలకు తేల్చిచెప్పారు. రహదారులు, భవనాల శాఖకు ప్రజలతో ప్రత్యేక్ష సంబంధం ఉంటుందని రోడ్లు బాగ లేకపోతే ప్రజలు ఇబ్బంది పడతారని, అందుకే మీరంత కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు ఐదుగురు సీఈలకు ఆర్ బీ శాఖలోని వివిధ విభాగాలకు బాధ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం జీ.ఓ.ఆర్టీ నెంబర్ 40 ని తీసుకువచ్చింది. వారిలో శ్రీమతి ఎస్. తిరుమలలి కి అడ్మినిస్ట్రేషన్, శ్రీమతి టీ జయభారతిలి కి లెఫ్ట్ వింగ్ ఎక్స్ట్రిమిసమ్ టీ. రాజేశ్వర్ రెడ్డికి రైల్వే సేఫ్టీ వర్క్స్, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ ప్రాజెక్ట్స్, ఎక్స్ టెర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్స్ తో పాటు సిఆర్ఐఎఫ్ జి. చిన్న పుల్లదాసురికి మెంబర్ ఆఫ్ కమీషనరేట్ ఆఫ్ టెండర్స్ డి. శ్యామ్ కుమార్‌లి, కి రూరల్ రోడ్స్, ఎస్సీఎస్డీఎఫ్, ఎస్టీఎస్డీఎఫ్

# రూ.333 కోట్లు.. వంద మంది యువతులే టార్గెట్

❑ వెలుగులోకి ప్రభాకర్ నేరాలు






**హైదరాబాద్. ఫిబ్రవరి 3, నవభూమి ప్రతినిధి–** ప్రిజం పబ్ కాల్పుల కేసులో నిందితుడు బత్తుల ప్రభాకర్ నేరాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. రూ.333 కోట్లు సంపాదించి ఆ తర్వాత నేరాలు మానేయాలని ప్రభాకర్ టార్గెట్‌గా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. 100 మంది యువతులతో సన్నిహితంగా ఉండాలని అతడు లక్ష్యంగా పెట్టుకున్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది. అలాగే ప్రభాకర్ చెస్ట్ మీద రెండు వైపులా పచ్చ బొట్లు ఉన్నాయి. కేవలం ఎనిమిదవ తరగతి వరకు చదివిన ప్రభాకర్.. చిన్ననాటి నుంచే దొంగతనాలకు పాల్పడ్డాడు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రభాకర్‌పై కేసులు ఉన్నాయి. బిట్టు, రాహుల్ రెడ్డి, సర్వేశ్వర రెడ్డి, రాజు వంటి మారుపేర్లతో హల్‌చల్ చేశాడు ప్రభాకర్.

3 వేల రూపాయల దొంగతనం నుంచి మొదలుపెట్టిన ప్రభాకర్.. ఒకేరోజు 3 లక్షలు, ఆపై 33 లక్షలు చోరీ చేయాలని టార్గెట్‌గా పెట్టుకుని మరీ దొంగతనాలకు పాల్పడ్డాడు. ఛాతి మీద 3 నెంబర్ టాటూ వేయించుకున్నాడు. నార్సింగ్‌లోని గెటెడ్ కమ్యూనిటీలో నివాసం ఉంటున్న ప్రభాకర్.. ఒరిస్సాకు చెందిన యువతితో సహజీవనం చేస్తున్నాడు. స్నేహితుల పేర్లతో సెకండ్ హ్యాండ్ లగ్జరీ కార్లు కొనుగోలు చేయడమే కాకుండా నెలకో కారు మారుస్తూ జల్సాలు చేసినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. మరోవైపు పోలీసులపై కాల్పుల కేసులో బత్తుల ప్రభాకర్‌ను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. 14 రోజుల పాటు బత్తుల ప్రభాకర్‌కు రిమాండ్ విధించింది కోర్టు.

కాగా.. ప్రిజం పబ్బులో బత్తుల ప్రభాకర్ అనే నేరస్తుడు పోలీసులపై కాల్పులు జరపడం తీవ్ర కలకలం రేపింది. పోలీసులపై కాల్పులు జరిపి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి రెండు తుపాకులను, 23 బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రభాకర్ జరిపిన కాల్పుల్లో సైబరాబాద్ సీసీఎస్ కానిస్టేబుల్ వెంకట్ రాంరెడి, ఇద్దరు బౌన్సర్లు గాయపడ్డారు. కానిస్టేబుల్ తోడలోకి బులెట్ దూసుకుపోయింది. గాయపడ్డ కానిస్టేబుల్‌ను స్థానిక కాంటినెంటల్ హస్పిటల్‌కు పోలీసులు తరలించారు. ప్రభాకర్‌పై తెలుగు రాష్ట్రాల్లో 80 కేసులు ఉన్నాయని మాదాపూర్ డీసీపీ వినీత్ కుమార్ తెలిపారు. మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 16 కేసులు నమోదయ్యాయని చెప్పారు. 2023 నవంబర్ నుంచి ప్రభాకర్ తప్పించుకుని తిరుగుతున్నాడన్నారు. ప్రిజం పబ్బుకు ప్రభాకర్ తరచూ వస్తున్నట్లు సమాచారం అందడంతో అతడిని పట్టుకునేందుకు వెళ్లిన క్రమంలో పోలీసులపై కాల్పులు జరిపినట్లు మాదాపూర్ డీసీపీ వెల్లడించారు.




# నవభూమి
తెలంగాణ అనుబంధం
04 ఫిబ్రవరి,2025 మంగళవారం పేజీలు:6
www.epaper.navabhoomi.in


# అందినకాడికి దండుకుంటున్నాడు..!

❑ దమ్మాయిగూడ మున్సిపల్‌లో మాజీ బడా రాజకీయ నాయకులతో కుమ్మక్కైన ఉన్నతాధికారి

❑ హరీదాస్పల్లిలోని అక్రమ నిర్మాణంపై అందిన కాడికి దండుకున్న ఉన్నతాధికారి?

❑ అహ్మద్ గూడ నుంచి డంపింగ్ యార్డ్‌కు వెళ్ళే హరీదాస్‌పల్లి మెయిన్ రోడ్డులో అక్రమంగా భారీ కమర్షియల్ షెడ్‌లతో అక్రమ నిర్మాణాలు.. ?










**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఫిబ్రవరి4, (నవభూమి న్యూస్):** దోచుకున్న వాడికి దోచుకున్నంత మహదేవా... అన్నట్టుగా మారింది దమ్మాయిగూడ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు.. అహ్మద్ గూడ నుంచి డంపింగ్ యార్డ్ కు వేళ్ళే హరీదాస్ పల్లి మెయిన్ రోడ్డులో అక్రమంగా భారీ కమర్షియల్ షెడ్ లతో రాత్రికి రాత్రి అక్రమ నిర్మాణాలు పూర్తి.. ఎలాంటి అనుమతులు లేకుండా చేస్తున్న అక్రమ నిర్మాణాలకు దమ్మాయిగూడ మున్సిపల్ ఉన్నతాధికారి స్థానిక మాజీ రాజకీయ నాయకులతో కుమ్మక్కై అంతేనా కాడికి దండుకోవడమే విధి నిర్వహణగా భావిస్తూ.. నామమాత్రపు నోటీసులతో సరిచేస్తూ చేతులు దులుపుకుంటున్న ఉన్నతాధికారి వైనం. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న లాంటి చర్యలు తీసుకోకపోవడం టౌన్ ప్లానింగ్ అధికారులు విధులకు ఉదాహరణగా నిలిచింది. దమ్మాయిగూడ మున్సిపల్‌లో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులకు అడ్డంగా నిలుస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న తీరు చూస్తుంటే ఔరా అనిపిస్తుంది. ఇందుకు నిదర్శనమే దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని అక్రమ కమర్షియల్ భారీ షెడ్ నిర్మాణమే ఒక ఉదాహరణ. ఈ అక్రమ నిర్మాణానికి స్థానిక ఉన్నతాధికారి, టౌన్ ప్లానింగ్ అధికారులు దాసోహం అయ్యారన్న విమర్శలు వస్తున్నాయి. ఇది ఇలా ఉండగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో ఇల్లు కట్టాలి అంటే టీఎస్ బి పాస్ అవసరమే లేదా...? ఉన్నది కానీ.. స్థానికంగా ఉన్న అధికారులని మేనేజ్ చేసుకుంటే సరిపోతుందని స్థానిక బిల్డర్లు అంటున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ విచారణ చేస్తే సుమారు70 శాతం నిర్మాణాలకు అనుమతులు ఉండవు. కానీ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు తమ ఇష్టానుసారంగా అక్రమమాలకు పాల్పడుతూ ప్రభుత్వ చట్టాలను సైతం తుంగలో తొక్కేసి అందినకాడికి దండుకుంటూ.. ధనర్జనే ధ్యేయంగా తమ విధులను నిర్వహిస్తున్న ఉన్నతాధికారి, టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరే నిదర్శనం.

ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి తమ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై తక్షణమే విచారణ చేపట్టి అక్రమదారులకు బుద్ధి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

## శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ వారి 18 వ వార్షికోత్సవం

## గుడ్ మార్నింగ్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 03 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని గుడ్ మార్నింగ్ స్కూలు నిర్వాహకులు వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. వేద పండితుల చేత సరస్వతి దేవి విగ్రహానికి అభిషేకము, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రోచ్చారణల మధ్య సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం చేసుకుంటే అమ్మవారి ఆశీస్సులతో పిల్లలు విద్యారంగంలో రాణిస్తారని వేద పండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి,మరియు ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించిన మాజీ ఎంపీపీ తీగల వెంకట గౌడ్

**చేగుంట ఫిబ్రవరి 4 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవం మరియు గరుడసేవ కార్యక్రమాన్ని నిర్వహించిన చేగుంట మాజీ ఎంపీపీ తీగల వెంకటా గౌడ్ కుటుంబ సమేతంగా వచ్చి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవం నిర్వహించడం కోసం మ అమ్మగారు కీర్తిశేషులు రాజమణి, కీర్తిశేషులుపాప గౌడ్, గ్రామమైన ఇబ్రహీంపూర్ గ్రామంలో పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణం నిర్వహించడం ఎంతో సంతోషమని చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ గ్రామస్తులతో ఉన్న అనుబంధాలను పంచుకుంటూ కళ్యాణ మహోత్సవం మరియు గరుడసేవ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో మాజీ చేగుంట ఎంపీపీ జడ్పీటిసి తీగల వెంకటా గౌడ్ ఆలయ ధర్మకర్త గోల్కొండ కిషన్ రావు దేశ్ముఖ్ వారు వెంకట గౌడ్ శాలువాతో సన్మానించి వారి ఉదాహరణ చాటుకున్నారు ఈ కార్యక్రమంలో తీగుళ్ల వెంకట గౌడ్ వారి దంపతులు కుటుంబ సమేతంగా వచ్చి పాల్గొన్నారు ఆలయ ధర్మకర్త



గోల్కొండ కిషన్ రావు దేశ్ముఖ ఆలయ పూజారి రమణాచార్యులు కుమ్మరి భూపాల్ వడ్ల రాజు బిక్షపతి మల్లేశం గజేందర్ గౌడ్ ఉప్పలయ్య స్వామి ప్రభాకర్ ఎల్లం తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు



## ప్రజల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందుంటాను

■ **ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**





**రాయపర్తి ఫిబ్రవరి 3 (నవభూమి):** రాయపర్తి మండలంలోని జింకరాం తండా గ్రామంలో బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షులు రవిందర్ రెడ్డి మండల ముఖ్యనాయకుల ఆధ్వర్యంలో పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పార్టీ నేతలు, తండా ప్రజలు, యువనాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి, తండా ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. గ్రామంలోని పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేసి, ఎమ్మెల్యే గారు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తండా అభివృద్ధికి సంబంధించి ప్రజల నుండి అభిప్రాయాలు, సమస్యలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారు తండాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. తండా ప్రజలకు నూతన అవకాశాలు కల్పించేలా పలు ప్రణాళికలు రూపొందిస్తున్నారు అని అన్నారు. సేవా కార్యక్రమాల పట్ల వారు చూపే నిబద్ధత, ప్రజా సంక్షేమంపై వారు చూపే శ్రద్ధ ప్రశంసనీయం" అని కొనియాడారు. ఈరోజు తండా గ్రామంలో ఎమ్మెల్యే జన్మదినాన్ని ప్రజల మధ్య జరుపుకోవడం గొప్ప గర్వకారణం" అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. నా జన్మదినాన్ని ఇలా ప్రజల మధ్య జరుపుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. నా కోసం చేసిన ప్రతి కార్యక్రమానికి హృదయపూర్వక కృతజ్ఞతలు దుప్పట్లు పంపిణీ చేసిన దాతలు బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, జగనాథపల్లి మాజీ సర్పంచ్ అశోక్, ఎండి అఫ్రోజ్, ఎస్కె రఫీక్, ఎండి మహమూద్ ,ఎం డి రఫీ, ఎండి ఫెరోజ్, సీనియర్ నాయకులు కుందూరు రాంబాబు, గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తండా ప్రజల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందుంటాను. విద్య, ఉపాధి, ఆరోగ్య పరిరక్షణ కోసం మరిన్ని కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు. మీ మద్దతుతో, ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో కొనసాగిస్తాను" అని అన్నారు. ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తండా ప్రజలు పాల్గొని వేడుకలను మరింత ఆనందంగా జరిపారు. స్వీట్లు పంపిణీ చేసి, ఎమ్మెల్యే గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే గ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు మరిన్ని విజయాలను సాధించాలని ఆకాక్షించారు

## శ్రీ శ్రీ జగదాంబ భవాని మాత, శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ వారి 18 వ వార్షికోత్సవం

■ **మూడవ రోజు శ్రీ శ్రీ తపస్వి బాల బ్రహ్మచారి రామ్ రామ్ మహారాజ్ ఆశీస్సులతో వైభవంగా బ్రహ్మోత్సవాలు**







**వికారాబాద్ ఫిబ్రవరి 3 నవభూమి జిల్లా ప్రతినిధి-** వికారాబాద్ మండలం వెంకటాపూర్ తాండాలో జరిగిన శ్రీశ్రీశ్రీ జగదాంబ భవాని మాత మరియు శ్రీ శ్రీ శ్రీ జగద్గురు సేవాలాల్ మహారాజ్ వారి 18వ వార్షిక మహోత్సవంలో పాల్గొని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఆయనకు ఆలయ కమిటీ ధర్మకర్త డిసిసిబి డైరెక్టర్ ఎన్ కిషన్ నాయక్ ఆలయ కమిటీ ఇన్చార్జి పరశురాం నాయక్ గిరిజన సంప్రదాయాలతో ఘనంగా స్వాగతం పలికారు

తరువాత అనంతగిరిపల్లి లోని శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ ముఖద్వారాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదాలు పొందారు గిరిజన నృత్యాలతో ఆటపాటలతో భాజా బజన్ త్రీ లతో చిన్న పెద్ద తారతమ్యం లేకుండా గ్రామస్తులంతా ముక్తకంఠంతో భవాని మాతకు జై అంటు నినాదాలు చేస్తూ సేవాలాల్ మహారాజ్ కి జై అనే శ్లోకాలు గ్రామంలో దద్దరిల్లాయి వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ తండా భక్తి పార్వతంలో మునిగిపోయింది ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ అతిథిలను గౌరవంగా సన్మానిస్తూ శివశక్తి పీఠాధిపతి శంకర స్వామి వారికి ఆశీర్వదించి పూలమాల సమర్పించారు వేద పండితుల ఆధ్వర్యంలో ప్రధాన పురోహితుడు మల్లేశం స్వామి సిద్దేశ్వర స్వామి శివతేజ స్వామి మల్లికార్జున స్వామి చైతన్య స్వామి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు రాత్రి పగలు అమ్మవారికి పూజా కార్యక్రమాలు సమర్పించారు దూర ప్రాంతాలకు వచ్చిన భక్తులకు డిసిసిబి డైరెక్టర్ ఎన్ కిషన్ నాయక్ ఆలయ కమిటీ ఇన్చార్జి పరశురాం నాయక్ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు దైవచింతలలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకొని జీవితాన్ని సకల సంతోషాలతో గడపాలని స్పీకర్ సూచించారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ వెంకట్రాంరెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్ వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సేవాలాల్ మహారాజ్ జయంతి ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి

## బంజారా సేన నాయకుల డిమాండ్



**వికారాబాద్ ఫిబ్రవరి 3 నవ భూమి జిల్లా ప్రతినిధి–** గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతి సెలవు దినంగా ప్రకటించి అధికారికంగా గెజిట్ విడుదల చేయాలని బంజారా సేవా సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు బంజారా ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు పురస్కరించుకొని బంజారాల అందరు ఆఫీసల్ గా జయంతి వేడుకలు అందరూ కలిసి జరుపుకోవాలని అనుకుంటున్నాము కాబట్టి తెలంగాణ గవర్నమెంట్ సెలవు ప్రకటించాలని కోరుకుంటు తెలంగాణ గోవర్నమెంట్ ని డిమాండ్ చేస్తున్నాము కాబట్టి ఆ రోజున ఫిబ్రవరి 15 సెలవు ప్రకటించాలని కోరుకుంటున్నాము లచ్చునాయక్ తండా గ్రామ పంచాయితీ మాజీ ఉపసర్పంచ్ చావుహన్ రాజు గ్రామపంచాయతీ యూత్ ప్రసిడెంట్ యం వెంకటేష్ సెక్రటరీ యం జగదీష్ రాథోడ్ మరియు రాజు రాథోడ్ కోరుకుంటున్నాము లేనిపక్షంలో బంజారా సేన నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు

# భీమారం, కాజీపల్లి అంగన్వాడి కేంద్రాలలో వసంత పంచమి వేడుకలు





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 03 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని భీమారం మరియు కాజీపల్లి గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలతో అలంకరించి పూజలు చేశారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో మధుసూదన్, స్పెషల్ ఆఫీసర్ కల్పన, అంగన్వాడీ టీచర్లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గాంధారి ఖిల్లా జాతర ప్రాంతాన్ని పరిశీలించిన డీసీపీ

**రామకృష్ణాపూర్–నవభూమి–** పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొక్కలగుట్ట గ్రామపంచాయతీ లోని గాంధారి ఖిల్లా జాతర ఈనెల 14,15 ,16 తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సోమవారం జాతర ప్రాంతాన్ని మంచిర్యాల జిల్లా డిసిపి ఏ భాస్కర్, బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏసిపి రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ జాతర పరిసరాలను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ ప్రదేశాలు,రోడ్లు , చెక్ పోస్ట్ పాయింట్లు పర్యవేక్షించారు. అనంతరం



డిసిపి భాస్కర్ మాట్లాడుతూ మాట్లాడుతూ జాతర జరిగే సమయాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# శ్రీ శ్రీ జగదాంబ భవాని మాత

# శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ వారి 18వ వార్షికోత్సవం

- శ్రీ శ్రీ తపస్వి బాల బ్రహ్మచారి జగద్గురు రామ్ రామ్ మహారాజ్ ఆశీస్సులతో అంగరంగ వైభవంగాప్రారంభమైన వాటికోసం మహోత్సవం
- అన్ని ఏర్పాట్లు చేసిన డిసిసిబి డైరెక్టర్ ఎన్ కిషన్ నాయక్









**వికారాబాద్ ఫిబ్రవరి 3 నవభూమి జిల్లా ప్రతినిధి–** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ తండా లో శ్రీ శ్రీ శ్రీ జగదంబ భవాని మాత మరియు శ్రీ శ్రీ జగద్గురు సేవాలాల్ మహారాజ్ 18 వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఆలయ ధర్మకర్త డిసిసిబి డైరెక్టర్ ఎన్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో ఉదయం నుండి గణపతి పూజ పుణ్య హావచనము యజ్ఞ ప్రతిష్ట నవగ్రహ ఆరాధన రుత్విక్ వరణం మరియు రుద్రాభిషేకం నిర్వహించారు ఆదివారం శ్రీ దుర్గా వాహనం నవగ్రహవాహనం అష్టదిక్పాలక హెూమం పెద్ద ఉమెన్ తల పీఠాధిపతి శ్రీ శ్రీ వెంకట దాసుల వారి ఆధ్వర్యంలో గీతా యజ్ఞం తీర్థ ప్రసాద కార్యక్రమం జరుగుతుంది తదుపరి చండీ సహిత విగ్రహం జరుగును శక్తి పీఠాధిపతి శంకర్ మహారాజ్ ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృత అభిషేకం విశేష పంచాభిషేకం అలంకరణ స్వస్తి వచనము పల్లకి సేవ భారీ ఊరేగింపుతో మహిళలు పురుషులు చిన్న పెద్ద తారతమేం లేకుండా బ్రహ్మాండంగా



ఊరేగింపు తెలిపారు ఫిబ్రవరి 4న మంగళవారం విశేష అలంకరణ సేవా ఆశీర్వచనము అమ్మవారికి ప్రత్యేక అలంకరణ కీర్తన ప్రసాదాలు ఉంటాయని ఆలయ కమిటీ ధర్మకర్త మండలి చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ ఎన్ కిషన్ నాయక్ మరియు ఆలయ కమిటీ ఇన్చార్జి పరశురాం నాయక్ తెలిపారు ఈ పూజా కార్యక్రమాలు ప్రధాన అర్చకులు మల్లేశం స్వామి సిద్దేశ్వర స్వామి శివతేజ స్వామి చైతన్య స్వామి వారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు శివ స్వాములకు బిక్ష అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అష్టదశ 18 వ వార్షికోత్సవం కార్యక్రమానికి వివిధ ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ మాజీ కౌన్సిలర్లు జైజపల్లి సురేష్ వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ సిఐ భీమ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు

# కల్వకుంట్ల కవిత గారు !

# నీ బీసీ ఉద్యమం అయిపోయిందా ? ఇక చాలా?

- బీసి కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకురాలు శ్రీమతి కుమ్మరి కోడూరి లీలావతి ప్రజాపతి

**జన్నారం,నవభూమి:–** కల్వకుంట్ల కవిత చెపట్టిన బీసీ ఉద్యమం ఏదో జ్ఞాపకం వచ్చినప్పుడు ఒకసారి ముందుకు వస్తున్నావా? రెండేళ్ల క్రితం నీవు మధ్యప్రదేశ్ వెళ్లి వచ్చినావు నువ్వు దేశవ్యాప్తంగా బీసి ఉద్యమాన్ని బలంగా నడిపిస్తావు అనుకుంటే ! మూరెడు ముందటికి వచ్చి బారెడు వెనుకకు పరిగెత్తినట్టుగా ఉన్నది నిలకడగా బలంగా బీసి ఉద్యమాన్ని చేపడుతావ్ అనుకుంటే ! ఏడాదికోసారి శాంపిల్ చూపినట్టుగా ఉన్నది. నీకుగల ఉద్యమ ఆసక్తి వలన మొన్న ధర్నా చౌక్ లో సభ జరిపి అక్కడికే అలసట చెందినావా ? అని లీలావతి ప్రశ్నించారు నీవు ఎంతో శక్తి సామర్థ్యాలు ఉన్న మహిళ నాయకురాలు అనుకుంటే ! ఈ విధంగా ఎందుకు డీలా పడిపోతున్నావు ? రండి ఆర్థిక బలం అంగ బలం అన్ని ఉన్న నీవు బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలలో బలంగా కొనసాగించడానికి ప్రయత్నం చేయగలవు. అని హితవు పలికారు దేశవ్యాప్తంగా ఒక సమర్ధురాలైన నాయకురాలుగా గుర్తింపు పొందే ప్రయత్నం చేయగలవు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంఘాలు బలంగా పోరాడుతున్నాయి ఇక్కడ నీవు ఉద్యమించవలసిన అవసరం తక్కువగా ఉన్నది అదే ! ఇతర రాష్ట్రాల్లో నీవు బలంగా ప్రయత్నం చేయడం వలన జాతీయ స్థాయిలో బలమైన నాయకురాలుగా ఎదుగుతావు. అని లీలావతి అన్నారు వెంటనే ప్రణాళిక సిద్ధం చేసుకుని దేశవ్యాప్తంగా ఉద్యమించటానికి ముందుకు రాగలవు. అని కోరినారు దేశవ్యాప్తంగా బీసి ఉద్యమం నడపగలవు తెలంగాణ రాష్ట్రంలో ఇతర బీసీ సంఘాలు ఉద్యమిస్తున్నందున నిన్ను విమర్శిస్తున్నారు.



అదే ఇతర రాష్ట్రాలలో నిన్ను విమర్శించే వారు లేరు దేశంలోనే బీసి కులాల నాయకులందరూ నీ ఉద్యమాన్ని సమర్థిస్తారు నీకు బలమైన మద్దతు లభిస్తుంది కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని నాయకులను ఎదిరించే శక్తి నీకే దక్కుతుంది ఈ విషయంగా లేవు ! మేలుకో !! సరైన నిర్ణయం తీసుకోగలవు ఇంతకుముందే రెండు సంవత్సరాల క్రితమే నువ్వు జాతీయస్థాయిలో ఉద్యమిస్తావని మేమంతా కలలుగన్నాము కానీ ఆ కలలు కల్లలు అయినాయి ఇకనైనా నీవు ముందుకు వచ్చి దేశవ్యాప్తంగా బీ సీ ఉద్యమాన్ని చేపట్టాలని కోరుతున్నాము. జాతీయ స్థాయిలో బలమైన నాయకురాలుగా ఎదగాలని ఆశిస్తున్నాము 2029 పార్లమెంటు ఎన్నికల నాటికి బలమైన పార్టీని ఏర్పాటు చేసి బలమైన పోరాటాన్ని కొనసాగించ వలసిందిగా కోరుతున్నాము ఒక సోనియాగాంధీ గారు లాగా వెనుక ఉండి మన్మోహన్ సింగ్ ప్రభుత్వము నడిపినట్లుగా నీవు కూడా ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు పొందవలసిందిగా కోరుతున్నాము వెంటనే రంగంలోకి దూక వలసిందిగా కోరుతున్నాము అని కుమ్మరి కోడూరి లీలావతి ప్రజాపతి బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకురాలు సోమవారం అన్నారు. ఈ కార్యక్రమంలో మూల రేణుక భాస్కర్ గౌడ్, తోటపల్లి బాలమణి,తరిగొప్పుల లక్ష్మీ మహేందర్, పేరం అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం కాంగ్రెస్ నాయకుల నిరసన





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 03 (నవభూమి):** భీమారం మండలం లో కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి కేంద్రం తీవ్ర అన్యాయం చేసిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పిలుపు మేరకు భీమారం బస్టాండ్ వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోడేటి రవి ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ప్రధాని మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్లో తెలంగాణపై వివక్ష చూపిందని ఆరోపించారు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సంబంధించిన సంఘ సేవకర్త అయిత పరంజ్యోతి



**చేగుంట ఫిబ్రవరి 4 నవభూమి-** చేగుంట మండల కేంద్రానికి చెందిన పూసల లక్ష్మి (భాగ్యమ్మ )అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు, వాసవియన్ అయిత పరంజ్యోతి కుటుంబ సభ్యులను పరామర్శించి 4000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. లక్ష్మీ భర్త గతంలో రోడ్డు ప్రమాదంలో మరణించాడు. లక్ష్మీ ది కడు పేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల నిమిత్తం కుటుంబ సభ్యులకు 4 వేల ఆర్థిక సాయం అందించారు. రామంతపురం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ కట్ట శ్రీనివాస్, రెడ్డిపల్లి మాజీ ఎంపిటిసి హరి శంకర్, సొసైటీ డైరెక్టర్ అయిత రఘురాములు, లక్ష్మీ వెంకటి, నర్సింలు, నల్ల పోచయ్య, వెంకటి, బాబు, రాజు పాల్గొన్నారు

# ప్రశ్నించే గొంతుక

**ఇల్లెందు ఫిబ్రవరి 3 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు ప్రజా ప్రశ్నించే గొంతుక ప్రెస్ క్లబ్ గౌరవ గౌరవ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్, నవభూమి దినపత్రిక ప్రతినిధి పసుమర్తి లక్ష్మణరావు ఎన్నికైనట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ తెలిపారు. ఇల్లందు పట్టణంలో సుదీర్ఘకాలంగా జర్నలిస్టుగా కొనసాగుతూ తోటి జర్నలిస్టులు కష్టకాలంలో ఉన్న సమయంలో ఆదుకున్న లక్ష్మణరావు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ప్రెస్ క్లబ్ కే గర్వకారణం అని క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. లక్ష్మణరావు గౌరవ అధ్యక్షులుగా ఎంపిక కావడం పట్ల ప్రెస్ క్లబ్ సభ్యులు, కార్యవర్గ కమిటీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, హర్షం వ్యక్తం చేశారు

# కల్వరాల గ్రామంలో నూతనంగా సుదీక్ష ప్రైవేటు క్లినిక్ సెంటర్‌ను ప్రారంభించిన నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ





**వీపనగండ్ల ఫిబ్రవరి 4 నవభూమి-** వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలో నూతనంగా సుదీక్ష ప్రైవేటు క్లినిక్ సెంటర్ ను ఏర్పాటుకు కేతపల్లి గ్రామానికి చెందిన నరసింహ ఆహ్వానం మేరకు నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ ముఖ్య అతిథిగా హాజరై సుదీక్ష క్లినిక్ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి ఎల్లవేళలా గ్రామ ప్రజలకు క్లినిక్ సెంటర్ అందుబాటులో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు దయాకర్, మండ్ల రాముడు,తంగేడి మల్లేష్, దండుగల సుధాకర్,శ్రీకాంత్ నాయుడు, బుసనమోని మహేష్, దేరంగుల ఆంజనేయులు,అక్కల రాజేష్ గౌడ్,ఉదయ చంద్ర,జలకం నితీష్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ బీజేపీ ఎంపీలు రాజీనామా చేయండి

## డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి

**వికారాబాద్ ఫిబ్రవరి 3 నవభూమి జిల్లా ప్రతినిధి-** తెలంగాణ భారతీయ జనతా పార్టీ ఎంపీలు వెంటనే రాజీనామా చేసి ప్రజల్లోకి వచ్చి ప్రజా సమస్యలు పరిష్కారాన్ని కృషి చేయాలని జిల్లా డీసీసీ అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారులికేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్ లొ ప్రవేశపెట్టిన బడ్జెట్ లొ తెలంగాణ రాష్ట్రనికి తీవ్ర అన్యాయం జరిగిందనీ, బీజేపీ తెలంగాణ పార్లమెంట్ సభ్యులు వెంటనే రాజీనామా చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీస్కొని రావాలని తెలంగాణ పై ఇంత వివక్ష చూపడం శోచనీయం అని నిరసనగా వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు పరిగి శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా స్థానిక రైల్వే స్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపిన కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలొ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





# రాఘవేంద్ర విద్యాసంస్థలలో "వసంత పంచమి"





**జన్నారం, నవభూమి :-** పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన విద్యా సంవత్సరం 2025- 26 కు గానుసోమవారం అడ్మిషన్లు ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ శ్రీ జ్ఞాన సరస్వతి దేవి బాసర అమ్మవారి ఆశీర్వాదంతో మన రాఘవేంద్ర విద్యాసంస్థల విద్యార్థులందరూ విజ్ఞానంతో పాటు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని దీవించడం జరిగింది. వసంత పంచమి రోజు వచ్చిన ప్రతి అడ్మిషన్ ఉచితంగా తీసుకుంటున్నామని అన్నారు. మరియు వచ్చిన అడ్మిషన్స్ వారి చేతుల మీదుగా తీసుకుని వారు భవిష్యత్తులో మంచి స్థానాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర గ్రూప్స్ వ్యవస్థాపకురాలు ఎర్ర ప్రమీల, రాఘవేంద్ర విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, డీన్ హేమలత షిండే, ప్రిన్సిపల్ ఏ.శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిధులు కేటాయింపులో కేంద్ర ప్రభుత్వ వైఖరిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**రామకృష్ణాపూర్-నవభూమి-** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు నిధులు కేటాయింపులో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు , పీసీసీ కార్యదర్శి పిన్నంటి రఘునాథ్ రెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పలుమార్లు ప్రధానమంత్రిని కేంద్ర మంత్రులను కలిసి లోటు బడ్జెట్ లో ఉన్న తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించాలని వినతి పత్రాలు అందించారని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా బడ్జెట్ ప్రవేశపెడితే తెలంగాణ ప్రాంత బీజేపీ ఎంపీలు బల్లలు చరిచి తెలంగాణ సమాజం సిగ్గుపడేలా వ్యవహరించినా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య , నాయకులు గాండ్ల సమ్మయ్య , యువజన నాయకులు వెంకట్ రెడ్డి, మెట్టా సుధాకర్ , పలిగిరి కనకరాజు,బత్తుల వేణు, బైరి మల్లేష్ , సంగ రవి , మోకనపల్లి రామకృష్ణా , బోనగిరి రవీందర్ , నల్లూరి రాజు , అమృత కుమారస్వామి,రోడ్డ రమేష్ , బత్తుల శ్రీనివాస్ ,కనకం వెంకటేశ్వర్లు , కుర్మ సుగునకర్ , బత్తిని రవి , మహిళ నాయకురాలు మాజీ చైర్ పర్సన్ జంకం కళ, సునీత ,శారద , రాజేశ్వరి , పాల్గొన్నారు



# చేవెళ్ల మున్సిపల్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్




**చేవెళ్ల ఫిబ్రవరి 02 నవభూమి:** చేవెళ్ల నూతన పురపాలక సంఘంగా ఏర్పడిన సందర్భంగా ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యతిధిగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతు.. నూతనంగా ఏర్పడిన చేవెళ్ల మున్సిపల్ లో కార్మికులకు జోవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని అన్నారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలనీ అదేవిదంగా ఈఎస్ఐ, పీఎఫ్, అమలు చేసి, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు యూనిఫామ్స్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, విద్య అర్హులు అయినా వారికీ కంప్యూటర్ ఆపరేటర్స్ గా , జవాన్ లుగా అవకాశం కల్పించాలని అన్నారు. అదేవిదంగా మున్సిపల్ కార్మికులకు ఏ సమస్య ఉన్న వారికీ సీఐటీయూ అండగా ఉంటుందని అన్నారు. అలాగే గత 30 సంవత్సరాలనుండి నుండి కార్మికులు పరిశుధ్య పనులు చేస్తున్నారని వారి శ్రమ ను ప్రభుత్వం గుర్తించి పర్మినెంట్ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎల్లయ్య, నరేష్, దస్తగిరి,జనార్దన్, నర్సింహా, కిష్టయ్య, బుచ్చయ్య,యేసమ్మ, వెంకటయ్య, మల్లమ్మ, లక్ష్మి,అన్ని వార్డుల కార్మికులు పాల్గొన్నారు.

# గన్‌మెన్ శ్రీనివాస్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే యాదయ్య

## శ్రీనివాస్ కుటుంబానికి 50 వేల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల, ఫిబ్రవరి 03 నవభూమి :** హైదరాబాద్ శివార్లలోని పటాన్‌చెరు మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య గన్‌మెన్ శ్రీనివాస్ మృతిచెందారు. సోమవారం ఉదయం పటాన్‌చెరు మండలంలోని భానుర్ వద్ద అదుపుతప్పిన బైకు హద్దు రాయిని ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన గన్‌మెన్ శ్రీనివాస్ అక్కడికక్కడే మరణించారు. ఆయన స్వస్థలం శంకర్‌పల్లి మండలం బుల్కాపూర్. గత కొంతకాలంగా ఎమ్మెల్యే యాదయ్య వద్ద గన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పోలీస్ లు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్ చేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గన్ మెన్ శ్రీనివాస్ మరణ వార్త తెలుసుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హుటా హుటిన పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కి చేరుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ శ్రీనివాస్ తన దగ్గర గత నాలుగు సంవత్సరాలుగా గన్ మెన్ గా పని చేస్తున్నాడని, సమయపాలనకు వచ్చి అందరితో సన్నిహితంగా ఉంటూ తన డ్యూటీ తాను చేసుకునేవాడని శ్రీనివాస్ మృతి తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే యాదయ్య ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ శ్రీనివాస్ కుటుంబసభ్యులకు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

# కోదండ రామాలయంలో సామూహిక అక్షరాభ్యాసం



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 03 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు కన్నయ్య, ప్రవీణ్ మరియు వేద పండితులు ఆలయంలో సరస్వతి దేవి విగ్రహానికి అభిషేకము, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రోచ్చారణల మధ్య సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం చేసుకుంటే అమ్మవారి ఆశీస్సులతో పిల్లలు విద్యారంగంలో రాణిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లను చేశారు

# వికారాబాద్ గ్రంథాలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు సీఎం దృష్టికి తీసుకెళ్తా

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



**వికారాబాద్ ఫిబ్రవరి 2 నవభూమి జిల్లా ప్రతినిధి-** వికారాబాద్ జిల్లా గ్రంథాలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పలికే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి వివరిస్తారని స్థానిక లైబ్రరీ నెలకొన్న సమస్యలన్నీ పరిష్కారానికి కృషి చేస్తానని డిసిసి జిల్లా అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రం గ్రంథాలయంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత జిల్లా అయినందున వికారాబాద్ జిల్లా ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తారని ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలోని గ్రంథాలయాలను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని వారి ఆటలు తిప్పి కొట్టాలని పార్టీ శ్రేణులను ఆయన సూచించారు ఈకార్యక్రమంలో జిల్లా లైబ్రరీ చైర్మన్ రాజేష్ రెడ్డి,పరిగి మార్కెట్ చైర్మన్ పర్శురామ్ రెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ గ్రంథాలయ కార్యదర్శి సురేష్ బాబు ఆంజనేయులు, నాయకులు అనంత్ రెడ్డి, మురళి, రమేష్,శ్రీనివాస్ ముదిరాజ్, మల్లేశం, అశోక్, ఆనందం, కృష్ణ రెడ్డి, మొయిన్, రాము, సురేందర్, రాంచంద్రరెడ్డి, శ్రీనివాస్, జంగయ్య, కాలీద్, ప్రవీణ్, యాదగిరి, సర్ఫరాజ్, నగేష్, సిద్దార్థ్ రెడ్డి, రహీం, విజయ్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు

# కాలేశ్వరం ఒక అద్భుతమైన ప్రాజెక్టు అని కెసిఆర్ అవాస్తవాలను ప్రచారం చేశారు..ఎమ్మెల్సీ ప్రొ, కోదండరాం విమర్శ

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, నవభూమి ప్రతినిధి-** కాలేశ్వరం ఒక అద్భుతమైన ప్రాజెక్టు అని కెసిఆర్ అవాస్తవాలను సొదంగా నిర్మించారని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బ్యారేజ్ కట్టవలసిన దాన్ని డ్యామ్ గా మార్చారని దానికి సరైన డిజైన్లు పరిశోధన లేకుండానే నిర్మించారన్నారు

# బడ్జెట్‌లో తెలంగాణకి అన్యాయం



**జన్నారం, నవభూమి :-** కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని లిఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు జన్నారం కాంగ్రెస్ నాయకులు నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం చేపట్టారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజాఫర్ ఖాన్ ఆధ్వర్యంలో బస్ స్టాండ్ వద్ద నల్ల బ్యాడ్జి లు కట్టుకొని నిరసన చేపట్టి మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకు దక్కాయని ఆదిలాబాద్ పార్లమెంట్ సంఖ్య స్థానం లోనే నంబర్ 1 అని కానీ అభివృద్ధి లో గుండు సున్నా అని లి8మంది %ఎజు% లని గెలిపిస్తే తెలంగాణకి గాడిద గుడ్డు ఇచ్చారా అని ప్రశ్నించారు ఆదిలాబాద్ పార్లమెంట్ లో నలుగురు ఎమ్మెల్యేలు బీజేపీ ఎంపీ కూడా ఉన్నారని ఉమ్మడి ఆదిలాబాద్ ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముజాఫర్ ఖాన్, చైర్మన్ లక్ష్మీనారాయణ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి ఇస్సాకు, టౌన్ ప్రెసిడెంట్ దూమల్ల రమేష్ మాజీ ఎంపీపీ మచ్చా శంకరయ్య. మాజీ మార్కెట్ ముత్యం సతీష్ డైరెక్టర్లు:రేగుంట ప్రదీప్, ముత్తే రాజన్న,సత్తన్న, తిరుపతి,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మామిడిపెల్లి ఇండయ్య,నందు నాయక్, కాస్తూరి బూమన్న,అజార్, గాజుల సత్తన్న, పద్మారావు, కోలా పద్మారావు,లక్ష్మి,ఫాతిమా, బండారి స్వామి యువజన నాయకులు: దూమల్ల ప్రవీన్,షాకీర్, అజయ్, రాజ కుమార్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ బీజేపీలు రాజీనామా చేయండి : డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి




**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 3-2025(నవభూమి జిల్లా ప్రతినిధి )** కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రనికి తీవ్ర అన్యాయం జరిగిందనీ, బీజేపీ తెలంగాణ పార్లమెంట్ సభ్యులు వెంటనే రాజీనామా చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీస్కొని రావాలని తెలంగాణ పై ఇంత వివక్ష చూపడం శోచనీయం అని నిరసనగా వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ. అర్ధ. సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు పరిగి శాసనసభ్యులు శ్రీ %u%. రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిధిగా స్థానిక రైల్వే స్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపి కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణనను కులాల నిష్పత్తి ప్రకారం

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, నవభూమి ప్రతినిధి-** రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణనను కులాల నిష్పత్తి ప్రకారం బీసీ కులగనన ను సరిగా చేపట్టలేదని, తిరిగి కులగలను తిరిగి చేపట్టాలని జాతీయ బీసీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓబిసి కులాల జాబితాను వెంటనే వర్గీకరించి అమౌల్లోకి తేవాలని డిమాండ్ చేశారు నాన్ క్లిమిలేయర్ ఆదాయ పరిమితిని ఎన్ని లక్షల నుండి 10 లక్షలు పెంచాలని డిమాండ్ ను పూర్తిగా ఎత్తివేయాలని ఆయన కోరారు

# యువత స్వయం ఉపాధితో ఎదగాలి

## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి



**చేవెళ్ల, ఫిబ్రవరి 03 నవభూమి :** యువత స్వయం ఉపాధితో ఎదగాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి అన్నారు. చేవెళ్ల మండలంలోని దేవుని ఎర్రవల్లి గ్రామంలో మంగలి నరేష్ కు చెందిన నూతనబార్బర్ షాప్ ను సోమవారం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని అన్నారు. యువతి యువకులు పెద్ద చదువులు చదివి ప్రభుత్వాలు రాక నిరాశచెందకుండా, నిరుత్సాహపడకుండా, ఉపాధికల్పనలో భాగంగా ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధితో ముందుకు సాగాలని అన్నారు. ఈ సందర్భంగా నరేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ చౌరీలు, వినోద తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ



**రాయపర్తి ఫిబ్రవరి 3 (నవభూమి):** రాయపర్తి మండలంశివరామాపురంలి గ్రామంలో.డీలర్ చెడుపాక దయాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్‌లి ను.. ఎస్ ఆర్ ఆర్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబి పరుపటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో. పంపిణి చేసిన రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ అధికార ప్రతినిధి లితాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు లిఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ లిచెడుపాక కుమార్ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు నాగపూరి సోమయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు జగన్, పసునూరి యకూబ్ రెడ్డి, చెడుపాక యాకయ్య, గజవెల్లి ప్రసాద్, కోలా సంపత్, ఎల్లస్వామి, ఎండీ యూసఫ్, విరస్వామి, అంజయ్య, ప్రభాకర్, కృష్ణ మూర్తి, రవి, బందు యాకయ్య, మహేందర్, రామ్ నర్సయ్య, యాకయ్య, మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలి

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, నవభూమి ప్రతినిధి-** ఒక్కరి ఇద్దరు పిల్లలు కాకుండా ముగ్గురు పిల్లలు ఉన్నా కూడా స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలనిరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్రగిరిజన కార్పొరేషన్ మాజీ చైర్మన్ మోహన్ గాంధీ నాయక్ విజ్ఞప్తి చేశారు సోమవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 1995లో అప్పటి ముఖ్యమంత్రి ఒకరిద్దరు పిల్లలు ఉంటే మేలని రాష్ట్ర బాగున్ను ఆలోచించి ఈ జీవోను ప్రవేశపెట్టారని ఈ జీవో విడుదల 30 సంవత్సరాలు కావస్తున్న నీటికి ముగ్గురు పిల్లలు ఉంటే స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచించి ముగ్గురు పిల్లలున్న నలుగురు పిల్లలు ఉన్నా స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలని ఆయన కోరారు అనేక దఫాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి మంత్రులకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు

# బిజెపి నాయకులు మాటిస్తే నెరవేర్చి తీరుతాం

■ బోర్డు నామినేటెడ్ మెంబర్ జన్యావుల రామకృష్ణ







**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 3 :** బిజెపి నాయకులు మాటమీద నిలబడతారని, మేం మాటిస్తే తప్పకుండా నెరవేర్చి తీరుతామని కంటోన్మెంట్ బోర్డు మెంబర్ జన్యావుల రామకృష్ణ అన్నారు. సోమవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని వార్డ్ 2 ఇందిరమ్మ నగర్, పోచమ్మ ఆలయం వెనక బస్తీలో సోమవారం పర్యటించిన రామకృష్ణ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అలాగే పోచమ్మ ఆలయం వెనక గల్లీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికుల బాదను పలు మీడియా మాధ్యమాలలో చూసి చలించిపోయి గత వారం క్రితం ఇక్కడ పర్యటించి స్థానికులను కలిసి సమస్య పరిష్కారం చేస్తానని మాటిచ్చామని అన్నారు. ఇచ్చిన మాట మీద నేడు పనులు ప్రారంభించామని, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ నిధులు, బోర్డు నిధులతో పనులు చేపడుతున్నామని తెలిపారు.

మరియు స్థానిక బిజెపి నాయకుల పోరాటం, వారి కృషి ఫలితంగా నేడు సమస్య తీరనుందని, ప్రజలు బిజెపి నాయకులు చేస్తున్న పనులు గుర్తించి బిజెపి కి అండగా నిలవాలని, ఏ ఎన్నిక వచ్చినా బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

**డ్రైనేజీ నిర్మాణం పట్ల స్థానికుల హర్షం**

గత కొన్ని ఏండ్లుగా డ్రెయినేజీ లేక, మురికినీటి లో దుర్వాసనతో అనేక ఇబ్బందులు పడ్డామని, మా ఇబ్బందిని గుర్తించిన బిజెపి నాయకులు, బోర్డ్ మెంబర్ రామకృష్ణ మరియు బోర్డు సీఈఓ లు సమస్యను పరిష్కరించేందుకు ముందుకు వచ్చి నేడు పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. అలాగే బిజెపి నాయకులకు, బోర్డు మెంబర్ రామకృష్ణ కు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డ్ నెంబర్ 2 బిజెపి అధ్యక్షులు శ్రవణ్ కుమార్, సీనియర్ నాయకులు మధారపు అశోక్, నాయకులు రేఖ, శ్యామ్, జై యాదవ్, ప్రశాంత్, జహంగీర్ మరియు స్థానిక బస్తీ వాసులు స్వామి, సాయి, దుర్గ ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తూంకుంట శ్రీ విజ్ఞాన భారతి హైస్కూల్‌లో

# ఉచిత కంటి పరీక్ష శిబిరం

■ వసంత పంచమి అక్షరాభ్యాసం

■ ప్రారంభించిన మేడ్చల్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి





**శామీర్‌పేట, ఫిబ్రవరి 03 (నవభూమి ప్రతినిధి) :** తూంకుంట శ్రీ విజ్ఞాన భారతి హై స్కూల్ లో ఉచిత కంటి పరీక్ష శిబిరం, వసంత పంచమి అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని మేడ్చల్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ విజ్ఞాన భారతి హై స్కూల్లో మౌలాలి ప్రాంత ఎం ఎస్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత ఐ చెకప్ క్యాంపును, అదేవిధంగా విజ్ఞాన భారతి పాఠశాలలో నిర్వహించినటువంటి వసంత పంచమి అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆయన శ్రీనిధి పాల్గొని విద్యార్థులచే అక్షరాభ్యాసము చేయించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ చింతల రామచందర్, ప్రైవేట్ స్కూల్ రాష్ట్ర అసోసియేటెడ్ ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోనె హనుమంత రెడ్డి, విజ్ఞాన్ గ్రూప్ స్కూల్స్ కరస్పాండెంట్ బి. జంగారెడ్డి, ప్రిన్సిపల్ గోనె సంగీత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీవాసులు, ఐ హాస్పిటల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్-11 విజయవంతం

**ఖమ్మం (క్రైం ), నవభూమి ఫిబ్రవరి 3:** ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు . ఈ ఏడాది జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఖమ్మం కమిషనరేట్ పరిధి లో 53 మంది బాల బాలికలను గుర్తించి విముక్తి కలిగించినట్లు తెలిపారు. 44 మంది బాలురు , బాలికలు 04 మొత్తం 53 మంది వున్నారని అన్నారు. ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన వారు16 మంది, తెలంగాణకి చెందిన వారు 37 మంది వున్నట్లు తెలిపారు. రెండు కేసులు నమోదు కాగా 44 బాలకార్మికులని వారి తల్లిదండ్రులకు అప్పగించారని, మరో 9 మందిని రెస్క్యూ హోమ్ కు తరలించారని తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కో సం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామన్నారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన